ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సికింద్రాబాద్ అధ్యక్షుడిగా శివకుమార్

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సికింద్రాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడిగా శివకుమార్ నియామకమయ్యారు. ఈ మేరకు సంఘం జాతీయ కో ఆర్డినేటర్ వరుణ్‌కుమార్ చేతుల మీదుగా ఆయన గురువారం నియామకపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ...అంబేద్కర్ పోరాట పటిమను ఆదర్శంగా తీసుకొని నియోజకవర్గంలో దళితుల సమస్యలపై నిరంతరం పోరాడుతానని తెలిపారు. తనకు ఈ పదవి రావడానికి కృషిచేసిన సంఘం హైదరాబాద్ అధ్యక్షుడు నాగరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు వినయ్‌కుమార్, గ్రేటర్ అధ్యక్షుడు నాగరాజు, మహేశ్, అశోక్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

– అడ్డగుట్ట, జనవరి 25

ఫీల్డ్ విజిట్..

ఫీల్డ్ విజిట్‌లో జర్నలిజం విద్యార్థులు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 25: ఉస్మానియా యూనివర్సిటీ జర్నలిజం విద్యార్థులు గురువారం ఫీల్డ్ విజిట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు టీవీ5 చానల్ కార్యాలయాన్ని సందర్శించి, సాంకేతిక పరికరాలు, స్టూడియోలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్‌మెంట్ హెడ్ డాక్టర్ టి. సతీశ్‌కుమార్, డాక్టర్ కె. రామస్వామి పాల్గొన్నారు.

కొత్తూరు ప్రమోద్ కుమార్‌కు ఓయూ డాక్టరేట్

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 25: ఉస్మానియా యూనివర్సిటీ సోషియాలజీ విభాగంలో కొత్తూరు ప్రమోద్ కుమార్ డాక్టరేట్ సాధించారు. డాక్టర్ పరాంకుశం వెంకటర మణ పర్యవేక్షణలో 'ఇంపాక్ట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ స్కీమ్స్ ఇన్ ద డెవలప్‌మెంట్ ఆఫ్ షెడ్యూల్డ్ కాస్ట్ స్టూడెంట్స్ – ఏ సోషియోలాజికల్ స్టడీ ఆఫ్ వరంగల్ డిస్ట్రిక్ట్ ఇన్ తెలంగాణ స్టేట్' అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి ప్రమోద్ సమర్పించిన పరిశోధనా గ్రంథాన్ని పరిశీలించిన ఓయూ ఎగ్జామినేషన్ బ్రాంచి అధికారులు ఆయనకు పీహెచ్‌డీ పట్టాను ప్రదానం చేస్తున్నట్లు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు అభినందించారు.

జాబ్ మేళాకు స్పందన

బన్సీలాల్‌పేట్, జనవరి 25 : పద్మారావునగర్‌లోని సర్దార్ పటేల్ కళాశాలలో గురువారం జాబ్ మేళా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హేమలత, ప్లేస్‌మెంట్ కమిటీ కన్వీనర్ ఇంద్రసేనా రెడ్డి, ఇతర అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు. కళాశాల ప్లేస్‌మెంట్ కమిటీ, నిర్మాణ్ స్వచ్ఛంద సంస్థ, ఫ్యాక్ట్ సెట్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జాబ్ మేళాలో 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇంటర్వ్యూల అనంతరం ప్రాథమిక స్థాయిలో వారికి కంప్యూటర్ టెస్ట్ నిర్వహించి ఎంపిక చేశారు.

ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోండి..

- స్థానిక వ్యాపారులతో సమన్వయం చేసుకోవాలి..
- వ్యాపార సంస్థల ముందు పార్కింగ్‌ను క్రమబద్ధీకరించాలి
- పోలీసులకు సూచించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

అమీర్‌పేట్, జనవరి 25 : అమీర్‌పేట్‌లోని కనకదుర్గమ్మ దేవాలయం నుంచి గురుద్వారా వరకు నెలకొన్న ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి స్థానిక వ్యాపారులతో కలిసి సమన్వయం చేసుకోవాలని స్థానిక, ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులకు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ సూచించారు. స్థానికంగా నెలకొన్న ట్రాఫిక్ ఇబ్బందులను పరిష్కరించాల్సిందిగా కోరుతూ ఇటీవల వ్యాపారులు ఎమ్మెల్యేను కలిశారు. ఈ మేరకు గురువారం ఎమ్మెల్యే.. మాజీ కార్పొరేటర్ శేషుకుమారితో కలిసి కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం నుంచి గురుద్వారా వరకు పర్యటించారు. ఈ సందర్భంగా దుకాణాల ముందు అక్రమ పార్కింగ్, ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న తోపుడు బండ్ల సమస్యలను వ్యాపారులు ఈ సందర్భంగా ప్రస్తావించారు. పరిస్థితిని సమీక్షించిన ఎమ్మెల్యే.. ట్రాఫిక్ అధికారులకు పలు సూచనలు చేస్తూ.. ఇక్కడి వ్యాపార సంస్థల ముందు పార్కింగ్‌ను క్రమబద్ధీకరించాలని సూచించారు. ఇక్కడి గురుద్వారా నాలాపై పార్కింగ్ కోసం నిర్మించిన శ్లాబు దుర్వినియోగం అవుతోందని, ఇక్కడ తిష్ఠవేసిన అక్రమ పార్కింగ్‌ను తొలగించి, కొనుగోలుదారుల వాహనాలకు పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గుర్మిత్‌సింగ్, అశోక్ పురోహిత్, బీఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సంతోష్ మణికుమార్, నాయకులు గులాబ్‌సింగ్ రాజ్‌పురోహిత్, అశోక్‌యాదవ్, ప్రవీణ్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, సురేందర్‌సింగ్, గోపీలాల్ చౌహాన్, తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్యలపై వ్యాపారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ చింత గణేశ్

ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 25: జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఉస్మానియా యూనివర్సిటీలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఓయూ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు మేడ శ్రీను ఆధ్వర్యంలో పొలిటికల్ సైన్స్ విభాగం సెమినార్ హాల్‌లో ఓటరు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ చింత గణేశ్, పొలిటికల్ సైన్స్ విభాగం హెడ్, ప్రొఫెసర్ చంద్రునాయక్, సివిల్ సర్వీసెస్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ కొండా నాగేశ్వర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజంలో రాజకీయ ప్రక్షాళన జరగాలంటే డబ్బు, కులం, మతం వ్యత్యాసాలు చూడకుండా స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. రేపటి భవిష్యత్, అభివృద్ధి దిశగా సాగాలంటే యువకులు కీలక భూమిక పోషించి, ఓటు ప్రాధాన్యతను సమాజానికి చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు రవినాయక్, సుమంత్, వికాస్ యాదవ్, వినోద్‌గౌడ్, వెంకట్, ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

☞ సామాజిక తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ (ఎస్‌టీఎస్ఏ) ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ఆవరణలో మాక్ ఓటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ గణేశ్, ప్రొఫెసర్ విజయ, డాక్టర్ చెరుకుపల్లి వంశీధర్, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యావంతులు ఓటింగ్‌కు దూరంగా ఉండటం కలవరపెడుతోందని .. ఇది ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టీఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు తాళ్ల అజయ్, నాయకులు మోరె ప్రభాకర్, మనోజ్, ప్రసాద్, అంజి, సాయి, తదితరులు పాల్గొన్నారు.

ఓటరు అవగాహన కార్యక్రమానికి హాజరైన ప్రొఫెసర్లు గణేశ్, చంద్రునాయక్

దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలి

మారేడ్‌పల్లి, జనవరి 25 : ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకొని దేశ నిర్మాణం లో భాగస్వాములు కావాలని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ అన్నారు. గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మారేడ్‌పల్లిలోని కస్తూర్బా గాంధీ మహిళా జూనియర్, డిగ్రీ కళాశాలలో 'ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నవమతదాత సమ్మేళన 'కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు, కార్యకర్తలు వీక్షించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మా ట్లాడుతూ.. దేశానికి యువత వెన్నెముక లాంటి వారని, దేశ ప్రగతిలో, అభ్యున్నతిలో యువతే కీలకమన్నారు. రాబోవు ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఓటు అనే ఆయుధాన్ని వినియోగించుకొని దేశ నిర్మాణంలో భాగస్వాములు కావా లని సూచించారు. ఈ కార్యక్రమంలో మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక, నాయకులు కొంతం నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని వీక్షిస్తున్న రామకృష్ణ, కార్పొరేటర్ కొంత దీపిక, తదితరులు

ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన..

బేగంపేట్, జనవరి 25 : జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గురువారం బేగంపేట్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఓటు హక్కు ప్రాధాన్యత గురించి వివరించి, తప్పకుండా ఓటు హక్కు వినియోగించుకుంటామని విద్యార్థులచేత ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి, కాకతీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ శ్రీనివాస్‌రెడ్డిలు మాట్లాడుతూ.. మతం, కులం, జాతి, ప్రాంతం, ఇతర ఎలాంటి ప్రేరేపణలకు లోను కాకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ జి.నర్సింహులు, డాక్టర్ ఆర్కే, అధ్యాపకులు సరిత, డాక్టర్ మధుకర్ రావు, డాక్టర్ సరోజిని, డాక్టర్ ప్రసన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న అధ్యాపకులు

ఓయూ ఇంగ్లిష్ విభాగంలో సాహితీ వేడుకలు

విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఓయూ వీసీ, ప్రొఫెసర్ రవీందర్

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 25: ఉస్మానియా యూనివర్సిటీ ఇంగ్లిష్ విభాగంలో 'కైరోస్' పేరుతో సాహితీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించిన ఈ వేడుక ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఓయూ వీసీ, ప్రొఫెసర్ రవీందర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీ నారాయణలు హాజరయ్యారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులకు క్విజ్, స్పెల్‌బీ, పోయెట్రీ రీసైటేషన్ తదితర అంశాల్లో పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్యాంపస్ కళాశాలలతో పాటు ఇతర అఫిలియేటెడ్ కళాశాలలకు చెందిన 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ గణేశ్, డీన్ ప్రొఫెసర్ సయీదా తలత్ సుల్తానా, ప్రొఫెసర్ విజయ, ప్రొఫెసర్ పరిమళ, డాక్టర్ సవిన్ సౌడ, డాక్టర్ కొండా నాగేశ్వర్, డాక్టర్ అశోక్, డాక్టర్ క్రిస్టోఫర్ తదితరులు పాల్గొన్నారు.

ఐవోసీఎల్ ఎదుట డీలర్ల నిరసన

ఐవోసీఎల్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న డీలర్లు

అమీర్‌పేట్, జనవరి 25 : ఐవోసీఎల్ యాజమాన్యం డీలర్లపై అనైతిక ఒత్తిడికి వ్యతిరేకంగా ఎర్రగడ్డ ఫ్లై ఓవర్ సమీపంలోని ఐవోసీఎల్ ఫిల్లింగ్ కార్యాలయం వద్ద తెలంగాణ డీలర్లు నిరసన ప్రదర్శనకు దిగారు. గత 7 సంవత్సరాలుగా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా డీలర్లకు పెంచాల్సిన కమీషన్‌పై యాజమాన్యానికి నిత్యం విజ్ఞప్తులు చేస్తున్నా స్పందన కరువైందని తెలంగాణ డీలర్ల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సి.హెచ్.సురేశ్, కె.అనిల్‌కుమార్‌లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డీలర్ల సంఘం ప్రతినిధులు కోశాధికారి విజయ్ రావు, గౌరవాధ్యక్షులు దినేశ్‌రెడ్డి, ఐవోసీఎల్ డీలర్లు ,తదితరులతో కలిసి సంస్థ ఈడీ అనిల్‌కుమార్, సీజీఎం సుబ్రతోరాయ్, జీఎం మనోహర్‌రావు, డీఆర్ఎస్‌హెచ్ సుదీప్తో మిత్రలను కలిసి సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2.5 వేల లీ. అండర్ స్టోరీడ్ డెడ్ స్టాక్ స్థాయి, బ్రాండెడ్ ఉత్పత్తుల ఒత్తిడి, సబ్సిడీ, ఇతర మొత్తాలను రీయింబర్స్‌మెంట్ చేయడం వంటి అనేక సమస్యలపై అధికారులకు వివరించడం జరిగిందని వెల్లడించారు. తమ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

రోబోటిక్ యంత్రంతో వ్యర్థాల తొలగింపు

పద్మారావునగర్‌లో రోబోటిక్ యంత్రం ద్వారా మట్టిని తొలగిస్తున్న సిబ్బంది

బన్సీలాల్‌పేట్, జనవరి 25 : డ్రైనేజీ మ్యాన్‌హోళ్లలో మట్టి, వ్యర్థాల తొలగింపు కోసం జలమండలి కొత్తగా రోబోటిక్ డిసిల్టింగ్ యంత్రాన్ని ప్రవేశపెట్టిందని జలమండలి డీజీఎం బ్రహ్మారెడ్డి తెలిపారు. గురువారం బోయిగూడ సెక్షన్ పరిధిలో పలు చోట్ల ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పని చేసే ఈ యంత్రాన్ని వినియోగించి మ్యాన్‌హోళ్ల నుంచి వ్యర్థాలను తొలగించారు. బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వెంకటేశన్ రాజు, యూత్ అధ్యక్షుడు వెంకట్, తదితరులు యంత్రం పనితీరును పరిశీలించారు.

వర్గీకరణ అంశంపై సుప్రీం తీర్పును రాజకీయ పార్టీలు గౌరవించాలి

మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తళ్లమళ్ల హస్సేన్

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 25: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అంశంలో గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అన్ని రాజకీయ పార్టీలు గౌరవించాలని మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తళ్లమళ్ల హస్సేన్ సూచించారు. పెరిగిన జనాభా ప్రాతిపదికన ఎస్సీ రిజర్వేషన్లను 15 నుంచి 20 శాతానికి, ఎస్టీ రిజర్వేషన్ల ను ఏడు నుంచి పది శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు రంగంలో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు కచ్చితంగా అమలయ్యేలా చూడాలని కోరారు. ఖాయిలాపడిన ప్రభుత్వ రంగ సంస్థలను తిరిగి పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో హస్సేన్ మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరంలో మాల ఉప కులాలకు మాల సంక్షేమ భవన్ నిర్మాణం కోసం అయిదు ఎకరాల భూమి, రూ.10 కోట్ల నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాం డ్ చేశారు. మాల, మాల ఉపకులాలకు ప్రత్యేకమైన ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. విదేశాల్లో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు అందించే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్కాలర్‌షిప్‌ను రూ.40 లక్షలకు పెంచడంతోపాటు తల్లిదండ్రుల ఆదాయ పరిమితిని సైతం రూ. పది లక్షలకు పెంచాలని కోరారు. అభివృద్ధి, సంక్షేమం పేరిట ఎస్సీ, ఎస్టీల నుంచి స్వాధీనం చేసుకున్న భూములను తిరిగి వారికే అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. గత ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన అంబేద్కర్ అభయహస్తం పథకంలో భాగంగా ప్రతి నిరుపేద దళిత కుటుంబానికి రూ.12 లక్షలను వెంటనే పంపిణీ చేయాలన్నారు. నిరుపేద దళితులకు గ్రామాల్లో 200 చదరపు గజాల ఇంటి స్థలం, గృహ నిర్మాణం కోసం రూ. ఆరు లక్షలు, పట్టణాల్లో వంద చదరపు గజాల స్థలం, ఇంటి నిర్మాణం కోసం రూ. పది లక్షలు మంజూరు చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాలమహానాడు రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎడ్ల నాగరాజు, జాతీయ ప్రధాన కార్యదర్శి మంచాల వెంకటస్వామి, రాష్ట్ర కార్యదర్శి మన్నె కృష్ణయ్య, ఉపాధ్యక్షుడు కామర్ల జానయ్య, దాసరి దేవయ్య, బాబు రావు, వివిధ జిల్లాల అధ్యక్షులు అనంపల్లి ఎల్లన్న, బోయల అఖిల్, మన్నె హరి, సమ్మయ్య, కోలుకుపల్లి నాగార్జున, నాంది వినయ్‌కుమార్, కృష్ణయ్య, బుంగ సునీల్, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు హస్సేన్

మంత్రి పొన్నంను కలిసిన గౌడ్ సంఘం ప్రతినిధులు

మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను సికింద్రాబాద్ గౌడ్ సంఘం ప్రతినిధులు గురువారం కలిసి, తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు నగేశ్ గౌడ్, సురేశ్ గౌడ్, రాము గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

– సికింద్రాబాద్, జనవరి 25

'విద్యార్థి ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించండి'

ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల వేదిక ప్రతినిధులు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 25: మలిదశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థి ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల వేదిక చైర్మన్ కంచర్ల బద్రి డిమాండ్ చేశారు. గురువారం వేదిక ప్రతినిధులు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి.. తమ సమస్యలు విన్నవించుకున్నారు. అనంతరం బద్రి మాట్లాడుతూ ..ఉద్యమకారులపై ఉన్న కేసులతో పాటు ఉద్యమ కాలం నాటి పేపర్ కట్టింగ్స్, ఫొటోలు, వివిధ విద్యార్థి సంఘాలు, జేఏసీల ఆధ్వర్యంలో పనిచేసిన ఆధారాలతో ఉద్యమకారులను గుర్తించి, న్యాయం చేయాలని కోరారు. స్వాతంత్ర్య సమరయోధుల మాదిరిగా తెలంగాణ ఉద్యమకారులకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వేదిక ప్రతిని ధులు కృష్ణలత, దూడపాక సురేశ్, మహదేవ్, ఈరెంటి విజయ్, చంద్రకాంత్, తదితరులు పాల్గొన్నారు.

రద్దీ ప్రాంతాల్లో వీధి వ్యాపారాలు వద్దు : సీఐ

వీధి వ్యాపారులకు అవగాహన కల్పిస్తున్న చిలకలగూడ ట్రాఫిక్ సీఐ శ్రీనివాసులు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 25: వీధి వ్యాపారులు రద్దీ ప్రాంతాల్లో వాణిజ్యం చేయకూడదని చిలకలగూడ ట్రాఫిక్ సీఐ శ్రీనివాసులు సూచించారు. జాతీయ రహదారి భద్రతా మాసంలో భాగంగా గురువారం ఆలుగడ్డబావి ప్రాంతంలో హాకర్లతో అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ.. ట్రాఫిక్ రద్దీ ఉండే ప్రాంతాల్లో వీధి వ్యాపారాలు నిర్వహిస్తే ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతాయని చెప్పారు. కూడళ్లు, క్యారేజ్ వేలకు దూరంగా ఉండాలని కోరారు. ట్రాఫిక్ తక్కువగా ఉండే ప్రాంతాల్లో వ్యాపారం చేసుకోవాలని సూచించారు.

'ఓయూ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించాలి'

సమావేశానికి హాజరైన అధికారులు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 25: ఉస్మానియా యూనివర్సిటీ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎన్నికలు తక్షణమే నిర్వహించాలని పలువురు డిమాండ్ చేశారు. గెజిటెడ్ అధికారుల బైలాస్‌కు వెంటనే ఆమోదముద్ర వేయాలని కోరారు. ఓయూ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ..అందరి అభిప్రాయం మేరకు ఒక సీనియర్ అధ్యాపకుడిని ఎన్నికల అధికారిగా నియమించి, ప్రక్రియను ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ఎంతోకాలం నుంచి అసోసియేషన్ ఎన్నిక పెండింగ్‌లోనే ఉందని గుర్తు చేశారు. తాము ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమ సంఘానికి ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ అధికారులు డాక్టర్ బోయ కుమార్, జుమ్‌లాల్, రామ్‌చందర్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ ఎక్స్-రే వాహనం ప్రారంభం

మొబైల్ ఎక్స్–రే వాహనాన్ని ప్రారంభిస్తున్న కిమ్స్ డైరెక్టర్ భాస్కర్‌రావు, రోటరీ ప్రతినిధులు

బేగంపేట్, జనవరి 25 : రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 3150, రోటరీ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్, 7870 (యూఎస్ఏ)లు సంయుక్తంగా అందించిన నిధులతో కొనుగోలు చేసిన నూతన మొబైల్ ఎక్స్‌రే క్లినిక్ వాహనాన్ని బేగంపేట్‌లోని కిమ్స్–సన్‌షన్ దవాఖానలో గురువారం కిమ్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ భాస్కర్‌రావు, సర్వే జనా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ గురువారెడ్డి, రోటరీ ప్రతినిధులు ప్రారంభించారు. మారుమూల ప్రాంతాలకు వెళ్లి పేదలకు వైద్యం అందించడానికి ఈ వాహనాన్ని వినియోగిస్తామని వారు తెలిపారు.

ప్రమాదకరంగా మ్యాన్‌హోల్

ఆల్విన్ వోల్టాస్ సమీపంలో రోడ్డుపై ధ్వంసమైన ప్రైవేట్ మ్యాన్‌హోల్ మూత

అమీర్‌పేట్, జనవరి 5 : భూగర్భ కేబుల్ లైన్ల ఏర్పాటు కోసం ప్రైవేట్ కేబుల్ ఆపరేటర్లు కొందరు రోడ్లపై యథేచ్ఛగా చేపట్టిన తవ్వకాలు ప్రమాదకరంగా మారాయి. రోడ్లపై తవ్వకాలు చేపట్టిన తర్వాత తిరిగి రీకార్పెటింగ్ చేయడంలో నాణ్యతా ప్రమాణాలు పాటించడంలేదు. ఫలితంగా రోడ్లపై ఏర్పాటు చేసిన కేబుల్ మ్యాన్‌హోల్ మూతలు ధ్వంసమవుతున్నాయి. జీహెచ్ఎంసీ అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా సనత్‌నగర్‌లోని ఆల్విన్ వోల్టాస్ రోడ్డుపై మ్యాన్‌హోల్ మూత ధ్వంసం కావడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా ప్రమాదకరంగా పరిణమించిన మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

సిల్ట్ గ్రాబర్ పనితీరు పరిశీలన..

సిల్ట్ గ్రాబర్ యంత్రాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ సామల హేమ

సికింద్రాబాద్, జనవరి 25: మనిషి అవసరం లేకుండా సీవరేజ్‌లైన్ నుంచి మట్టిని తీసేందుకు వినియోగిస్తున్న సిల్ట్ గ్రాబర్ యంత్రాన్ని సీతాఫల్‌మండి కార్పొరేటర్ సామల హేమ గురువారం పరిశీలించారు. సీతాఫల్‌మండి డివిజన్, బ్రాహ్మణ బస్తీలో జరుగుతున్న పనులు పరిశీలించి, యంత్రం పనితీరును అడిగి తెలుసుకున్నారు. కార్మికులకు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఈ యంత్రం ఉపయోగపడుతుందన్నారు. జలమండలి డీజీఎం కృష్ణ, మేనేజర్ అన్విత్ పాల్గొన్నారు.

దేవాదాయ-ధర్మాదాయ శాఖ, తెలంగాణ రాష్ట్రం
శ్రీ వీర హనుమాన్ దేవాలయం
ఎస్.పి. రోడ్, సికింద్రాబాద్, Email: svhtspread@gmail.com

Ref. No. 5/SVHT/2024, బహిరంగ వేలం ప్రకటన తేది: 24-01-2024

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా, శ్రీ వీర హనుమాన్ దేవాలయం, ఎస్.పి.రోడ్, సికింద్రాబాద్ ప్రాంగణంనందు వ్యాపారం చేసుకొనుటకు వీలగు షాపులు (3) సం॥ల కాలపరిమితికి లీజుకు ఇచ్చుటకుగాను **తేది: 02-02-2024 రోజున శుక్రవారం ఉ॥ 11.00 గంటలకు** దేవాలయంలోని మండపంనందు బహిరంగ వేలం నిర్వహించబడును. కావున, ఆసక్తిగలవారు ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతి సమర్పించి ఆలయ షరతులకు లోబడి ఇట్టి వేలంలో పాల్గొనగలరని కోరుచున్నాము.

| క్ర.సం. | వ